ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

# మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్






## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**వికారాబాద్, ఆగస్టు 29 (ప్రజా స్వరం) :**

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పురపాలక చైర్మన్ ముకుందఅశోక్‌కుమార్, జిల్లా స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ హనుమంతు, పురపాలక కమిషనర్ వెంకటయ్య, మాణిక్యం, కౌన్సిలర్ కృష్ణ, వివిధ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గుండ్ల పోచంపల్లిలో వన మహోత్సవం

**మేడ్చల్, ఆగస్టు 29 (ప్రజాస్వరం) :**

గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ నాలుగవ వార్డులోని ఏజీ కాలనీలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటారు. ప్రకృతిని మనం సంరక్షిస్తేనే అవి మనల్ని కాపాడుతాయి కాబట్టి ప్రతి ఒక్కరు చెట్లను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ అమరం సరస్వతి, కమిషనర్ స్వామి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, శానిటేషన్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఏజీ కాలనీవాసులు సుభాష్ రెడ్డి, మహేష్, జయ ప్రకాష్, పల్గుణ రావు, నాగేశ్వర్‌రావు, వెంగళరావు, ప్రదీప్, వాసు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలకు
# సమాయత్తం కావాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారధి

**వికారాబాద్, ఆగస్టు 29 (ప్రజా స్వరం) :**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పీ పార్థసారధి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స లో మాట్లాడారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేస్తామన్నారు. ముందుగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు,ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలు సున్నితత్వంతో కూడుకున్నవన్నారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే పూర్తిచేయాల న్నారు. సెప్టెంబరు 6న ముసాయిదా ఓటరు జాబితాను వెలువరించి అభ్యంతరాలను స్వీకరించి 21న తుది ఓటరుజాబితాను విడుదల చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ముందుగానే సరి చూసుకోవాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఓటర్ల సంఖ్య దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 20 మండలం వారిగా ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కులగణన వారిగా లిస్టు, మహిళలు, పురుషులు జిల్లా మొత్తం ఎంత మంది ఓటర్లు ఉన్నారనే విషయం ఫిజికల్ వెరిఫికేషన్ చేసి జాబితా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, ఆర్డీవో వాసుచంద్ర, ఇన్‌చార్జి డీపీవో సంధ్యారాణి, డీఎల్పీవో శంకర్‌నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ రిజిస్ట్రార్

### లక్ష రూపాయల తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



**మేడ్చల్, ప్రజాస్వరం :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోఆపరేటివ్ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బొమ్మల శ్రీనివాసరాజు లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఏసీబీ సిటీ జోన్ 2 డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా కోఆపరేటివ్ కార్యాలయంలో గురువారం జరిగిన రైడ్‌లో శ్రీనివాసరాజు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. డీఎస్పీ శ్రీధర్ కథనం ప్రకారం ఈనెల 24న తమకు ఫిర్యాదు అందిందని, దాని ప్రకారం నవ భారత్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌కు ఒక కుటుంబానికి మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించటానికి ఆర్బిట్రైటర్‌గా వెళ్లిన జిల్లా కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫిర్యాదుదారు నుంచి రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశాడన్నారు. అందులో భాగంగా గురువారం లక్ష రూపాయలు కలెక్టరేట్ వద్ద కారు డిక్కీ తెరిపించి మధ్యవర్తుల సహాయంతో లక్ష రూపాయలు పెట్టీ లాక్ చేస్తుండగా వల పన్ని పట్టుకున్నామన్నారు. లక్ష రూపాయలు, కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందుతుడిని కోర్టులో హాజరు పరుస్తామని పేర్కొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉంటాం

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 29 (ప్రజా స్వరం) :**

ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, తాండూరు ప్రజల ప్రేమ, అభిమానం మరువలేనివని పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని పైలెట్ రోహిత్‌రెడ్డి నివాసం పక్కన నూతనంగా నిర్మించిన క్యాంప్ ఆఫీస్‌ను గురువారం ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆతిథ్యం స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఇబ్బందులు కలగకుండా నూతన క్యాంప్ కార్యాలయం నిర్మించినట్లు తెలిపారు.

## జోనల్ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక



**మేడ్చల్, ఆగస్టు 29 (ప్రజాస్వరం) :**

మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లోని క్రికెట్ అరేనాలో గురువారం మేడ్చల్ జోనల్ క్రికెట్ క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ కోసం విద్యార్థులకు టోర్నమెంట్ నిర్వహించినట్లు జోనల్ కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ఎంపిక ప్రక్రియ కోసం పోటీలు నిర్వహించామన్నారు. ఎంపికలో మేడ్చల్, దుండిగల్ ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. టోర్నమెంట్‌ను ఉదయం 8 గంటల నుండి నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా అండర్ 14 విభాగంలో, అండర్ 17 విభాగంలో ఎంపికైన విద్యార్థుల జాబితాను త్వరలో వెల్లడిస్తామని వెంకటనారాయణ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మేడ్చల్, ఆగస్టు 29 (ప్రజాస్వరం) :**

మండలంలోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పట్టణ విద్యుత్ శాఖ ఏఈ శశిధర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 11కేవీ ఐడీఏ మెడిసిటి ఫీడర్ నుంచి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 33/11 కేవీ మెడిసిటి సబ్‌స్టేషన్ 11కేవీ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, చెడిపోయిన, వంగిపోయిన విద్యుత్ స్తంబాలకు మరమ్మతులు నిర్వహిస్తున్నామని, సాంసంగ్ గొడౌన్స్, దివ్య ఆగ్రో, ఫాక్స్ లైఫ్ సైన్సెస్, ఖండేల్వాల్, హిందుస్థాన్ మాగ్నెసియం, మారినో 1,3తో పాటు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు అసౌకర్యాన్ని అర్థం చేసుకొని విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

### డీసీపీ నంద్యాల కోటిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 29 (ప్రజాస్వరం) :**

ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని యువకులు క్రీడలలో రాణిస్తే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా గురువారం మేడ్చల్ పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణతో కలిసి డీసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సైతం పొందుతారని, యువకులు పోలీస్ యూనిఫామ్ లేని పోలీసులేనన్నారు. నేరాలను నియంత్రించడంలో, అరికట్టడంలో యువత పాత్ర కీలకమని వెల్లడించారు. క్రీడల వల్ల క్రమశిక్షణ పెంపొందడంతో పాటు, సమాజం పట్ల యువకులకు బాధ్యత పెరుగుతుందన్నారు. సమాజంలో నేరాల నియంత్రణలో యువత పాత్ర కీలకమన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న యువత వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తుకు అలవాటు పడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడలను వదిలేసి డ్రగ్స్, గంజాయికి బానిసలవుతున్నారని తెలిపారు. సొసైటీని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో యువతను క్రీడల్లో భాగస్వాములు చేయాలన్న సంకల్పంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహించామన్నారు. ఈ టోర్నమెంట్లో మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 12 వాలీబాల్ జట్లు పాల్గొన్నాయని మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, సిబ్బంది, యువత పాల్గొన్నారు.










## బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

**మేడ్చల్, ఆగస్టు 29 (ప్రజాస్వరం) :**

మేడ్చల్ రూరల్ మండల బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ మండల సభ్యత్వ ఇన్‌చార్జి బోడ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జున్, ప్రేందాస్, సర్వేశ్వర్‌రెడ్డి, మహేష్, శ్రీశైలంయాదవ్, రామన్నగారి శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ యాదవ్, పద్మాక్షి, మైసరి రాజు, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, హరి, నాగేష్, శ్రీరాములు యాదవ్, వంశీరెడ్డి, కుర్మా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారతీయ యువమోర్చా రాష్ట్ర కమిటీలో నూతన బాధ్యతలు స్వీకరించిన రాగం అర్జున్‌ను పార్టీ నాయకులులు ఘనంగా సన్మానించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999